మావుళ్లమ్మకు బంగారం సమర్పణ

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్లమ్మవారికి వేంద్ర గ్రామానికి చెందిన కఠారి సీతమ్మ 14.370 గ్రాముల బంగారం సమర్పించారు. వారికి ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదం, రసీదును అందజేశారు. ముందుగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 734 కేసుల పరిష్కారం

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక కోర్టులో మవరం మండల న్యాయసేవాధికార ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయలోక్ అదాలత్‌లో 734 కేసులను పరిష్కరించినట్లు భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 3వ అదనపు జిల్లా జడ్జి శ్రీ సత్యాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదారులు పంతానికి పోకుండా రాజీ చేసుకోవడం ద్వారా సమయం వృథా కాదని సూచించారు. ఈ అదాలత్‌లో సివిల్ కేసులు 17, భీమవరం టౌన్, రూరల్, వీరవాసరం, ఉండి, పాలకోడేరు, కాళ్ల, ఆకివీడు పోలీస్ స్టేషన్‌లకు సంభందించిన క్రిమినల్ కేసులు 103, మనోవర్తి కేసులు7, చెక్ బౌన్స్ కేసులు 13, బ్యాంక్ రికవరీ కేసులు14, ఎస్‌టీసీ కేసులు 572, బీఎస్ఎన్ఎల్ కేసులు 8 కేసులు మొత్తం 734 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజీ చేసినట్లు తెలిపారు. 5 బెంచ్‌లుగా నిర్వహించిన అదాలత్ లో మొత్తం రూ.17,87,699 అవార్డులను జారీ చేశారు. న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి అప్పల స్వామి, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి శ్రీపవన్ కుమార్ , 1వ అదనపుజూనియర్ సివిల్ జడ్జి ఎ. సురేష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వెంకట రమణరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



పెదఅమిరంలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు.

కాళ్ల: ప్రయాణికులు, వాహనదారులు, ప్రజల దాహార్తిని తీర్చిందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు.శనివారం రాష్ట్రీయ రహదారిని ఆనుకుని ఉన్న పెదమిరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పీవీఎల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి చలివేంద్రాల ఏర్పాటుతో ప్రయాణీకులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చలివేంద్రాలను ప్రయాణీకులు వాహనదారులు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు, జవ్వాది సత్యనారాయణ, నడింపల్లి సుబ్బరాజు, బిరుదుగడ్డ రమేస్‌బాబు, గ్రామ పెద్దలు, పంచాయితీబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కి బాసటగా నిలవాలి

వీరవాసరం: ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతీ ఒక్కరూ బాసటగా నిలవాలని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు కోరారు. వీరవాసరం మండలంలో శనివారం జగనన్న మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గ్రామ గ్రామాన మద్దతుగా నిలవడం అభినందనీయమని కోటిపల్లి బాబు అన్నారు. వీరవాసరం, రాయికుదురు, మడుగు పోలవరం, నేలపోగుల, బీజీ పాలెం, తోలేరు, అండలూరు, నవుదూరు, మత్స్యపురి, బలుసుగొయ్యపాలెం, పంజావేమవరం, చింతలకోటిగరువు, వీరవల్లివారిపాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, తోకలపూడి, నందమూరుగరువు, పెరికిపాలెం, బొబ్బనపల్లి, మెంటేపూడి తదితర గ్రామాల్లో గ్రామ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, గడ్డెం భారతి, చికిలే మంగతాయారు, పంజా ప్రసాద్, నేతల జ్ఞాన సుందరరాజు, గడ్డం భాస్కరరావు, పంజా జానకిరామయ్య, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, సూకల కనకరావు, దాసరి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంచుకోవాలి

సాక్షి, భీమవరం: ప్రతి వ్యక్తి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలన్న విధి నిర్వహణలో తన నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలన్నా సాధన తోనే సాధ్యమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ కే.వీ సుబ్బరాజు పేర్కొన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ది ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మనసులోని భావాలను వృద్ధి చేసుకోవడం అనే అంశంపై ఇంజినీరింగ్ యువ అధ్యాపకులకు రెండు రోజులు పాటు ప్రత్యేక శిక్షణ శనివారం అందించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వేణు రెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వేణురెడ్డి పాల్గొన్నారు.

చిరుద్యోగి నిజాయితీ

వీరవాసరం: విధి నిర్వహణలో ఓ చిరుద్యోగికి దొరికిన రెండు సెల్‌ఫోన్‌లు నిజాయితీగా వీరవాసరం ఎస్సై రమేష్‌కి అప్పగించారు. వీరవాసరం గ్రామానికి చెందిన చిరంజీవి ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. శనివారం ఆయన విధుల నిమిత్తం పలు ప్రదేశాలకు ఆయన వెళ్లారు. ఈ ప్రదేశాల్లో ఆయనకు రెండు సెల్‌ఫోన్లు లభించడంతో వాటిని వీరవాసరం ఎస్సై రమేష్‌కి అప్పగించి నిజాయితీ నిరూపించుకున్నారు.

వెంకన్న ఆలయంలో అన్నసమారాధన

కాళ్ల: మండలంలోని స్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నసమారాధనను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు

రాజీ లేకుండా అభివృద్ధి పనులు

ఉండి: నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా జగనన్న గృహాలు నిర్మిస్తున్నామని చెరుకువాడ గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు అన్నారు. శనివారం గ్రామంలోని అలుగులమ్మ లేఅవుట్ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు కొండవేటి సాంబశివరావు, కార్యదర్శి కే గోపాలకృష్ణ, వీఆర్వో ఎస్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.